# మనం కలలు కన్న తెలంగాణ ఇదేనా కేసిఆర్?

## (ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ - 2)

- గాదె ఇన్నయ్య

తెలంగాణ భౌగోళిక పరిస్థితులు - భూసేకరణ విధానం

ప్రజాప్రయోజనం - అభివృద్ధి

Displacement - బాధిత ప్రజల హక్కులు




"మీడియాకు సంకెళ్ళు వేసి, ప్రశ్నించేవారి ప్రాణాలు తీస్తూ, కళాకారుల కాళ్ళకు సంకెళ్ళు వేస్తూ, న్యాయ వ్యవస్థను నడి బజారులో వేలం వేస్తూ, చట్టాలను తన చుట్టాలుగా మార్చుకుంటూ, MLAలను తన భజనపరులుగా చేసుకుంటూ, తెలంగాణను ఆంధ్రా దోపిడిదారులకు తాకట్టుపెడుతున్న కేసిఆర్ కోటరి కుట్రలకు బలికాకుండా తెలంగాణను కాపాడుకోవడానికి తెగింపుతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది."

ప్రజా తెలంగాణ

# మనం కలలు కన్న తెలంగాణ ఇదేనా కేసీఆర్?

## (ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ - 2)

© ప్రజా తెలంగాణ, స్నేహ పబ్లికేషన్స్

రచన : **గాదె ఇన్నయ్య**

మొదటి ముద్రణ : ఆగస్టు 2016

ప్రతులు : 10,000

ప్రచురణ : **స్నేహ పబ్లికేషన్స్**

సంకలనం :
**ప్రజా తెలంగాణ, స్నేహ పబ్లికేషన్స్**

సహకారం : విక్రమ్ వెల్మల, దీపిక కమటం

ప్రతులకు :
Plot No. 78, Subhodaya Colony, Pipeline Road,
Kukatpally, Hyderabad - 500 072, Telangana, India
Tel : +91-9030997371, +91-9618113511
Email : prajatelangana1@gmail.com
www.facebook.com / prajatelangana1

వెల : రూ. 15/-

ముద్రణ :
**సాయిలిఖిత ప్రింటర్స్,**
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004. ఫోన్ : 040-65545979

***గమనిక :*** *ఈ పుస్తకంలోని సమాచారం ఇంకా ఎక్కువ మందికి తెలియపరిస్తే బాగుంటుందని భావించి, ఆర్థిక సహాయం అందించాలనుకున్నవారు ఈ అకౌంట్ నెంబర్‌కు పంపగలరు.*

**Account Name : Gade Inna Reddy**
**Account No. 111910011300459**
**Bank : Andhra Bank,   Branch : Kukatpally**
**IFSC Code : ANDB0001119**
**MICR : 50011068, Branch Code : 001119**

# ముందుమాట

టీ.ఆర్.ఎస్. అభిమానులారా... టీ.ఆర్.ఎస్. పార్టీ నామకరణం చేసిన వ్యక్తిగా, జెండా రంగు నిర్ణయించిన వ్యక్తిగా, 27 ఏప్రిల్ 2001 నాడు టీ.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయం ప్రారంభించిన వ్యక్తిగా, తెలంగాణ సమాజం సమాన అభివృద్ధి ఆకాంక్షతో నేను మీతో నా అభిప్రాయాలను పంచుకోవాలని, ఈ ప్రయత్నం చేస్తున్నాను...

కేసిఆర్ వలన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో ఉపయోగం జరిగింది అనడంలో సందేహం లేదు, అభ్యంతరాలు కూడా లేవు. రాష్ట్రం సాధించిన తర్వాత కేసిఆర్ వ్యవహరిస్తున్న విధానం అందరికీ బాధాకరంగా ఉంది. నేను కేసిఆర్‌ను ఎప్పుడు బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ (పరిపాలనాదక్షుడు)గా భావించలేదు. కేసిఆర్ ఒక గొప్ప స్ట్రాటజిస్ట్ మాత్రమే. తన వ్యతిరేకులను, పార్టీలను బలహీన పరచడానికి ఎక్కువ సమయం కేటాయించే ఒక వింతైన మనస్తత్వం ఆయనది. తన ఎదుటి పార్టీలను బలహీన పరచడం ద్వారా, తన పార్టీ బలోపేతం చెందుతుందనే భ్రమలో ఉంటారు. స్వతంత్రంగా తన పార్టీని నిర్మాణం చేసుకొని పటిష్టం చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో బాధ్యతాయుతంగా ఉండాలనే ఉద్దేశ్యం కేసిఆర్ గారికి ఏ రోజు కూడా లేదు. అదిరించి, బెదిరించి అవహేళన చేస్తూ గోబెల్స్ ప్రచారం చేస్తూ ఊకదంపుడు మాటలతోటి ప్రతి ఒక్కరిని లొంగతీసుకోవాలనే వింత మనస్తత్వంతోటి నిరంతరం ప్రయత్నం చేస్తుంటారు.

కేసిఆర్ గారు కీర్తిప్రతిష్టల కోసం ఎంతకైనా తెగించే ధోరణితో, మనస్తత్వంతో ఉంటారు. సాధ్యాసాధ్యాలతోటి ప్రమేయం లేకుండా తనను కీర్తించే వారికి, జీహుజూర్ అనే వారికి, ఊడిగం చేసేవారికి, బాంచన్ దొర.... నీ కాళ్ళు మొక్కుతా దొర అంటూ అణిగిమణిగి ఉండేవారికి తన కోటరీలో కొలువులు కల్పిస్తూ (కోరలు పీకి పాములను బుట్టలో పెట్టినట్టుగా) ఎందుకూ పనికి రాని దద్దమ్మలలాగా పడి ఉండాలని కోరుకునే మనస్తత్వం కేసిఆర్ గారిది. ప్రశ్నించే గొంతును నొక్కెయ్యాలని, అంతుచూడాలని ఎంతో పట్టుదలతోటి ప్రయత్నాలు సాగిస్తుంటారు.

2000 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కేసిఆర్ పరిచయమైన నాటి నుండి కేసిఆర్‌లో ఉన్న ఆ కీర్తి కాంక్షను మరియు తన ఇగోకు భంగం కలుగుతున్నప్పుడు ఆయన వ్యవహరించే తీరును చాలా దగ్గరగా చూసిన నాకు కేసిఆర్ పట్ల చాలా స్పష్టత ఉన్నది. కేసిఆర్ గారి విషయాలను ప్రస్తావిస్తూ నన్ను బోన్‌లో పెట్టి దోషిగా మాట్లాడే వారికి నేనెప్పుడూ చెపుతున్నది ఒక్కటే... కేసిఆర్ ప్రతిభా పాటవాలను తెలంగాణ సమాజానికి ఉపయోగించుకోవాలి గాని, తెలంగాణ సమాజాన్ని ఆయనకు తాకట్టు పడకుండా జాగ్రత్త వహించాలని కోరుకుంటున్నాను... పరిపాలనా దక్షత లేని కేసిఆర్ గారు ఇంకా ఎక్కువ రోజులు పాలనలో ఉంటే తెలంగాణ సమాజం 30 సంవత్సరాలు వెనకకు పోయినట్లు అవుతుంది. త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ నవ్వుల పాలయ్యే అవకాశం ఉంది. కేసిఆర్ గారు చేసే

ప్రతి పని చెడుద్దేశ్యం తోటి చేస్తున్నాడని కూడా చెప్పలేము. కీర్తి కాంక్ష కారణంగా ప్రజలకు జరిగే నష్టాన్ని ఏ మాత్రం ఆలోచించకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కేసిఆర్ వలన జరిగిన మంచిని ఒకవైపు చెప్పుకుంటూనే ఆయన వల్ల జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ తెలంగాణలోని మెజారిటీ ప్రజల అభివృద్ధికి ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అసమానతలు లేని తెలంగాణ సమాజ నిర్మాణానికి ప్రణాళికా బద్ధమైన కార్యాచరణను రూపొందించుకోవాలి. అనగా తెలంగాణలో అత్యధికంగా వివక్షకు గురైన, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను ప్రథమ స్థానంలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలి. తెలంగాణలోని అసమానతలు నిర్మూలించడానికి (సమాన అభివృద్ధి చేయడానికి) తెలంగాణ ప్రాంతాన్ని 5 భాగాలుగా విభజిస్తే బాగుంటుందని భావిస్తున్నాం.

1. గిరిజన నివాస ప్రాంతం (అటవీ ప్రాంతం)
2. సింగరేణి బొగ్గుగనుల నివాస ప్రాంతం
3. మారుమూల గ్రామాల నివాస ప్రాంతం
4. మధ్యతరహా పట్టణ నివాస ప్రాంతం
5. పట్టణ నివాస ప్రాంతం

మొత్తం తెలంగాణ ప్రాంతం సమానాభివృద్ధి చెందడానికి, అనేక అంతరాలు పోగొట్టడానికి, హెచ్చుతగ్గులు నివారించడానికి అతి ముఖ్యమైన విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, గృహవసతి మొదలగు మౌళిక అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో కల్పిస్తూ పరిపాలన చేసినప్పుడు ప్రజలకు కొంత ఊరట కలిగే అవకాశం ఉంటుంది. కావున తెలంగాణ బుద్ధిజీవులార..... భవిష్యత్ కార్యాచరణ కోసం బాధ్యతగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని నేను గట్టిగా భావిస్తున్నాను.

కేసిఆర్ భావాలకు అనగా చెప్పే మాటలకు, ఆచరణకు తీవ్రమైన అగాధం ఎప్పుడూ ఉంటూనే ఉన్న చరిత్ర మనం చూసాం. కేసిఆర్ గురించి కాని, ఆయన తెలంగాణకి ఏదో ఇంకా మేలు చేస్తారు అనేదాని గురించి భ్రమ పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటుకు అనగా టీఆర్ఎస్ లాంటి ఒక ప్రాంతీయ పార్టీ ద్వారా తెలంగాణలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. టీఆర్ఎస్‌తో సహా ఇతర పార్టీలలో, సంఘాలలో ఉన్న ప్రజాస్వామ్యవాదులను కలుపుకొని భారతదేశంలోనే ఆదర్శమైన రాష్ట్రంగా తెలంగాణను ఆవిష్కరించడానికి ప్రయత్నాలు ప్రారంభించాలి. అందుకు మొదటగా కొద్దిమంది తోటి అయినా మేధోమధనం ప్రారంభం కావాలి. ఈ కార్యాచరణకు సన్నాహాలు జరుగుతున్నాయి. మీరు కూడా ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని ఆశిస్తున్నాము. మనందరం కలిస్తేనే త్యాగధనులు, అమరులు ఆశించిన నిజమైన తెలంగాణ రానున్న సంవత్సరాలలో చూడగలము.

# కేసిఆర్‌కు గుర్తు చేయడానికి కొన్ని ముఖ్యమైన విషయాలు

- మా తాతలు నేతులు తాగిండ్రు...
  మా మూతులు వాసన చూడండి...
  అనే మాటలకు అర్థం లేదనే విషయం అందరం తెలుసుకోవాలి.

- కాళేశ్వరం నీళ్ళతో రైతుల కాళ్ళు కడుగుతానని గంభీర ప్రకటన చేసిన కేసిఆర్ గారు మీకు ఏ మాత్రం అయినా తెలంగాణ రైతుల పట్ల కనికరం ఉంటే కాళ్ళు కడగడం వద్దు కాని, వారు కన్నీరు పెట్టకుండా చూడండి. రైతులకు పురుగుమందు పెరుగన్నం కాకుండా మీరు పరిపాలన చేయండి. రైతులు బలవంతపు చావులకు గురి కాకుండా పాలన కొనసాగించండి. ఇప్పటివరకు మీరు అనేక సందర్భాలలో అన్న మాటలను కొన్నిటిని గుర్తు చేస్తున్నాను.

1) రైతుల కాళ్ళకు ముళ్ళు గుచ్చుకుంటే నేను పంటితో తీస్తాను

2) నా పాలనలో కాళ్ళకు చెప్పులు లేని రైతులకు నా చర్మంతో చెప్పులు కుట్టిస్తాను.

3) నా ప్రజలకు నేను నిరంతరం Watch Dog లాగా ఉంటూ నా ప్రజలందరికి పూర్తి రక్షణ కల్పిస్తాను.

4) యాగాలు, భోగాలతో మనలను గోసపెట్టిన ఆంధ్రోళ్లను గిరి గీసి తరిమికొడదాం.

5) వెయ్యి నాగండ్లతో రామోజీ ఫిల్మ్ సిటీని దున్ని దుక్కి చేసుకుందాం.

6) నా కొన ఊపిరి ఉన్నంతవరకు ఆంధ్రోళ్లతో దోస్తానా చేయను, వాళ్ళ నీడ కూడా చూడను. మన తెలంగాణ మనమే పరిపాలించుకుందాం.

7) బొంత పురుగును ముద్దుపెట్టుకుంటాను...కుష్ఠు రోగులను కౌగిలించుకుంటాను.

8) బొందల గడ్డలయ్యే ఓపెన్ కాస్ట్‌లను లేకుండా చేస్తా...

9) మై అఖేలా హూ.. మేరా బేటీ, బేటా బహుత్ దూర్ మే హై... మై ఆప్ కే లియే జీనా హూ, ఆప్ కే లియే మర్‌ణా హూ...

**కీర్తి కోసం కుప్పిగంతులు వేసే నాయకులందరు**
**చరిత్రలో హీనమైన చావుకు గురైనారు.**

# తెలంగాణలో తక్షణం చర్చించాల్సిన ముఖ్యమైన విషయాలు కొన్ని....

తెలంగాణ రాష్ట్రంలో కొత్త తరహా పరిపాలన కొనసాగాలంటే అనేక విప్లవాత్మక మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రారంభంలో అన్ని చేయడం సాధ్యం కానప్పటికీ ఒక 5 సంవత్సరాల కాలపరిమితి నిర్ణయించుకొని ఒక్కొక్కటిగా మార్పు చేయడానికి నిష్పక్షపాతులైన అనుభవజ్ఞుల చేత అధ్యయనం చేయించి మెజారిటీ ప్రజల సమాన అభివృద్ధిని కాంక్షిస్తు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉన్నది. భూసేకరణ విషయంలోనైన, ఉద్యోగ నియామకాల విషయంలోనైన, తాగునీరు, సాగునీరు విషయంలోనైన, దళిత, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల విషయంలోనైన, విద్యా-ఆరోగ్యం విషయాలలోనైన, పారిశ్రామిక విధానంలోనైన, వ్యవసాయ విషయంలోనైన కనీసం 50 సంవత్సరాల భవిష్యత్‌ను అంచనా వేసుకొని సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకుంటూ మెజారిటీ ప్రజల క్షేమం కోరి పాలకులు నిర్ణయాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కీర్తి ప్రతిష్ఠల ఆకాంక్షతో కాకుండా ప్రజాప్రయోజనం దృష్టిలో పెట్టుకొని విశాల ప్రజానీకం ఆలోచనలకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకోవాలి. స్వార్థపూరిత రాజకీయాలతోటి, కుల పిచ్చితోటి, ఈర్ష్యా-ద్వేషం, కక్ష సాధింపు విధానాలతోటి పాలకులు ఉంటే వారు చేసే నిర్ణయాలన్ని కూడా ప్రజా వ్యతిరేక నిర్ణయాలుగా ఉంటాయి. తెలంగాణలో ప్రస్తుతం అమలులో ఉన్న ఉద్యోగ నియామకాలుగాని, ప్రమోషన్‌లుగాని, బదిలీల విషయంలోగాని సమగ్రమైన చర్చ చేసి నూతన విధానాన్ని అనగా తెలంగాణ సమాజానికి ఉపయోగపడే విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దక్కన్ పీఠభూమిగా పేరుగాంచి ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద భూగర్భ ఖనిజ సంపద కలిగిన తెలంగాణలో సహజ, ప్రకృతి సిద్ధమైన ఈ సంపదను సమాన అభివృద్ధి కోసం వినియోగిస్తూ దీర్ఘకాళిక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. తెలంగాణలో నూతన వ్యవసాయ విధానానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. రెక్కాడిన వారికి డొక్కాడని పరిస్థితి మారాలి. అన్నమోరామచంద్ర అంటూ ఆకలి కేకల ఆర్థనాదాలు పోవాలి. తమ రక్తాన్ని చెమట చుక్కలుగా మార్చి భూతల్లిని నమ్ముకున్న రైతులకు బువ్వ దొరకని రోజులు మారాలి. పలకా బలపం పట్టాల్సిన పసికూనలు వ్యవసాయ క్షేత్రాలలో, కర్మాగారాలలో, వీధులలో జీవించే పరిస్థితులు మారాలి. తిన్నది అరగక కొందరు - తిండి లేక కొందరు కాటికి చేరే కాలం మారాలి. వేతనాలలో, విలువలలో శారీరక శ్రమకు, మేధోశ్రమకు రోజురోజుకు పెరుగుతున్న వ్యత్యాసాన్ని తగ్గించాలి. అన్ని రకాల వివక్షను, ఆధిపత్యాన్ని అంతం చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

# ప్రజాప్రయోజనం - అభివృద్ధి

# Displacement - బాధిత ప్రజల హక్కులు

ప్రజాప్రయోజనాల నిమిత్తం ఏదైనా ఒక ప్రాజెక్ట్ రూపకల్పన చేసే సందర్భంలో ముఖ్యమైన విషయాలుగా పరిగణలోకి తీసుకొని తదనుగుణంగా కార్యాచరణ ప్రారంభించాలని చట్టాలు నిర్దేశిస్తున్నాయి. ప్రతిపాదిత ప్రాజెక్టులలో మొదటిది ప్రభుత్వ నిర్వహణలో ఉండేవి, రెండవది ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యంలో ఉండేవి, మూడవది పూర్తిగా ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉండేవి. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు భూమి అతి ప్రధానమైన, కీలకమైన విషయం అనేది మనందరికీ తెలిసినదే. ప్రాజెక్టుల ఏర్పాటుకోసం అవసరమైన భూమిని వినియోగంలోకి తీసుకువచ్చే సందర్భంలో అట్టి భూమి ద్వారా నష్టపోయే బాధితులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తూ వారి ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించాల్సిన అవసరం చాలా ఉంటుంది. నష్టపోయే బాధిత ప్రజలకు ఆ ప్రాజెక్ట్ వల్ల కలిగే లాభాలను, ఫలితాలను, ప్రజాప్రయోజనాలను వివరంగా తెలియపరచి ఆమోదం పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారతదేశంలో 1947కు ముందు ఉన్న అన్ని చట్టాలు దేశ స్వాతంత్ర్యం తరువాత కూడా కొనసాగినట్లుగా, 1894 సంవత్సరంలో రూపొందించబడిన భూసేకరణ చట్టం కూడా 2013 సంవత్సరం వరకు కొనసాగింది. బ్రిటీష్ పరిపాలనలో 'ప్రిన్సీస్టేట్స్'గా ఉన్న భారతదేశంలో ఈ భూసేకరణ చట్టం ప్రభుత్వ అవసరాల ప్రాధాన్యత అనే ప్రాతిపదిక పైనే ఆధారపడి; భూమి హక్కుదారులకు ఏ విధమైన న్యాయం అనే అంశం లేకుండా, భూమి హక్కుదారుల ఇష్టాఇష్టాలకు సంబంధం లేకుండా భూమిని స్వాధీనం చేసుకునే అర్హత, చట్టబద్ధత ఎక్కువగా ఉన్నది.

1894 భూసేకరణ చట్టాన్ని మొట్టమొదటిసారి 1949లో సవరించడం జరిగినది. గణతంత్ర భారతదేశం ఆవిర్భావం తరువాత 1962లో, 1967లో మరియు 1984లో సవరించడం జరిగింది. చివరికి సెప్టెంబర్ 5, 2013వ సంవత్సరం నాడు లోక్‌సభలో భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయబద్ధమైన నష్టపరిహారం, పారదర్శకత హక్కు చట్టం, నం. 30 ఆఫ్ 2013, బిల్లు పాస్ అవ్వడం జరిగింది. దీని ప్రకారం పాటించవలసిన కనీస పద్ధతులు ఇవీ :

- Project Assessment Report (PAR)
- Preliminary Project Report (PPR)
- Detailed Project Report (DPR)
- Environmental Clearances
- Social Impact Assessment (SIA)
- Constituting the Land Acquisition, Rehabilitation and Resettlement Authority
- Public Hearings by District Magistrate
- Wilful Consent of would be Displaced People
- Publishing Notification about Displacement of People
- Deciding the Fair Compensation
- Registering the Land in the name of the Project
- Resettlement of the Displaced People
- Procuring the Land Physically
- Process to Start the Project

వీటితో పాటు కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో తీసుకోవాల్సిన అనుమతులన్నిటినీ తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

భారతదేశం ప్రధానంగా వ్యవసాయాధారిత దేశం. దీని కారణంగా భారతదేశంలో వ్యవసాయ అనుకూలమైన భూమికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. భారతదేశం భౌగోళిక స్వరూపం ప్రకారం పర్వతాలు, అటవీ ప్రాంతం, కొండలు, గుట్టలు, నివాస ప్రాంతాలు – ఒక్క మాటలో చెప్పాలంటే వ్యవసాయ అనుకూలత లేని భూమి ఎక్కువగా ఉన్నది. భారతదేశ జనాభా పెరుగుదల కారణంగా నివాస ప్రాంతాల అవసరం వల్ల కానీ, పారిశ్రామికీకరణ కారణం వల్ల గానీ, అనేక రకాల ఎస్టేట్ల కారణం వల్ల గానీ, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల కారణం వల్ల గానీ, రోడ్ల ఏర్పాటు, రైల్వే లైన్ల ఏర్పాటు, పరిశోధనా సంస్థల అవసరం వల్ల గాని, విహార యాత్రల ఏర్పాట్ల వల్ల గాని వ్యవసాయ ఆధారిత భూమి ఈ 65 సంవత్సరాల చరిత్రలో చాలా తగ్గు ముఖం పట్టింది.

తెలంగాణ ప్రాంతంలో ఉన్న చిన్న నీటి పారుదల అనగా చెరువుల, కుంటల నిర్మాణం కారణంగా వ్యవసాయాధారిత భూమి ఇతర ప్రాంతాల కన్నా ఇంకా తక్కువగా ఉన్నది.

తెలంగాణ ప్రాంతంలో 'నల్ల బంగారం'గా పిలువబడుతున్న బొగ్గును వెలికితీయడానికి ప్రారంభమైన సింగరేణి బొగ్గు గనుల సంస్థ ఏర్పాటు కారణంగా లక్షలాది ఎకరాల వ్యవసాయాధారిత భూమి తన అసలు ప్రయోజనాన్ని కోల్పోయింది. తెలంగాణ ప్రాంతంలో అటవీ సంపద, భూ వైశాల్యం ఎక్కువగా ఉండడం వలన మొత్తం భూ విస్తీర్ణంలో వ్యవసాయాధారిత భూమి ఇతర ప్రాంతాలకన్న తక్కువగా ఉంది. తెలంగాణ ప్రాంతం 1,12,077 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నదనే విషయం మనందరికీ తెలిసిందే. ఇందులో అటవీ ప్రాంతం 27,292 చదరపు కి.మీ. (24.35%). అటవీ ప్రాంతాన్ని రెండు విభాగాలుగా విభజించి సంరక్షణ చేస్తున్నారు. అందులో ఒకటి రిజర్వు ఫారెస్ట్ ఏరియా. దీని మొత్తం విస్తీర్ణం 19,696.23 చదరపు కి.మీ. రెండవది ప్రొటెక్టెడ్ ఫారెస్ట్ ఏరియా. దీని విస్తీర్ణం 6,953.47 చదరపు కి.మీ. మిగిలిన 642.30 చదరపు కి.మీ. ఈ అటవీ ప్రాంతాన్ని ఇప్పటికి ఏ విభాగంలో చేర్చకుండా ఉంచారు.

| **జిల్లాలు** | **అటవీ ప్రాంతం** | **మొత్తం భూవిస్తీర్ణంలో అటవీ ప్రాంత శాతం** |
|---|---|---|
| ఆదిలాబాద్ ... | 7,232 చ.కి.మీ. | 44.90% |
| కరీంనగర్ ... | 2,545 చ.కి.మీ. | 21.52% |
| ఖమ్మం ... | 6,487 చ.కి.మీ. | 48.90% |
| మహబూబ్‌నగర్ | 3,033 చ.కి.మీ. | 16.45% |
| మెదక్ | 906 చ.కి.మీ. | 89.34% |
| నల్లగొండ | 837 చ.కి.మీ. | 5.88% |
| నిజామాబాద్ | 1,812 చ.కి.మీ. | 22.78% |
| రంగారెడ్డి | 731 చ.కి.మీ. | 9.48% |
| వరంగల్ | 3,710 చ.కి.మీ. | 28.88% |

తెలంగాణలోని మొత్తం భూ విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 24.35% ఉన్నది.

తెలంగాణ ప్రాంతం మొత్తం భూ విస్తీర్ణం 1,14,77,300 హెక్టార్లు. తెలంగాణలో సాగుకు అనువైన భూ విస్తీర్ణం 64,02,359 హెక్టార్లు మాత్రమే. తెలంగాణలో అడవుల విస్తీర్ణం 28,23,138 హెక్టార్లు (24.35%).

**సాగుకు అనువైన భూమి జిల్లాల వారిగా...**

| | | |
|---|---|---|
| ఆదిలాబాద్ | 6,92,837 హెక్టార్లు | 17,12,001 ఎకరాలు |
| హైదరాబాద్ | 499 హెక్టార్లు | 1,233 ఎకరాలు |
| కరీంనగర్ | 6,66,988 హెక్టార్లు | 16,48,127 ఎకరాలు |
| ఖమ్మం | 5,69,358 హెక్టార్లు | 14,06,884 ఎకరాలు |
| మహబూబ్‌నగర్ | 12,17,498 హెక్టార్లు | 30,08,438 ఎకరాలు |
| మెదక్ | 6,67,925 హెక్టార్లు | 16,50,443 ఎకరాలు |
| నల్లగొండ | 9,79,836 హెక్టార్లు | 24,21,175 ఎకరాలు |
| నిజామాబాద్ | 4,34,826 హెక్టార్లు | 10,74,455 ఎకరాలు |
| రంగారెడ్డి | 4,98,480 హెక్టార్లు | 12,31,744 ఎకరాలు |
| వరంగల్ | 6,74,102 హెక్టార్లు | 16,65,706 ఎకరాలు |
| మొత్తం భూ విస్తీర్ణం | 1,14,77,300 హెక్టార్లు | 1,58,20,204 ఎకరాలు |

మొత్తం వ్యవసాయాధారిత భూమిలో గత 50 సంవత్సరాలలో సుమారు 5 లక్షల హెక్టార్లు తగ్గినట్లుగా విభిన్న సర్వేల వల్ల వెల్లడైనది. అనగా ప్రస్తుతం సాగుకు అనువైన భూమి 1,598,20,204 - 12,35,500 = 1,45,84,704 ఎకరాలు.

ఈ కారణాల వలన గత ముప్పై సంవత్సరాలుగా భూసేకరణ విధానానికి వ్యతిరేకంగా భారతదేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు, గొప్ప త్యాగాలు జరుగుతూ ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఈ ఉద్యమ పోరాటాల కారణంగా ప్రభుత్వాల మనుగడే ప్రశ్నార్థకమైంది.

ఈ ఉద్యమ పోరాటాలు ఒకవైపు కొనసాగుతుండగానే ఇంకోవైపు న్యాయస్థానాల్లో కిందిస్థాయి మేజిస్ట్రేట్ కోర్టు మొదలుకొని సుప్రీంకోర్టు వరకు ఎంతో మంది అనేక రకాలుగా న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. **భారతదేశంలో ఈ భూసేకరణ విధానానికి వ్యతిరేకంగా కొరకరాని కొయ్యగా మారిన నర్మదా బచావో ఆందోళన్, సింగూర్, తారాపూర్ ఉద్యమం (తారాపూర్ అటామిక్ ప్రాజెక్ట్), నందిగ్రామ్ ప్రజా ఉద్యమం, యమునా ఎక్స్‌ప్రెస్ వే ప్రాంతంలో జరిగిన ఉద్యమాల కారణంగా& భారతదేశంలో జరిగిన అనేక ఉద్యమాలు, రక్తతర్పణ, ప్రాణత్యాగాల కారణంగా నూటా ఇరవై అయిదు సంవత్సరాలకు పైగా కొనసాగిన భూసేకరణ చట్టాన్ని మార్చడం ప్రభుత్వాలకి అనివార్యత అయినది.** ఈ కారణంగా నూతన భూసేకరణ చట్టాన్ని తీసుకురావడానికి యూ.పి.ఏ. ప్రభుత్వం ఒక కమిటీ పర్యవేక్షణలో అధ్యయనం చేసి 2014లో చట్ట సభల్లో చర్చకి తీసుకురావడం జరిగింది. అనేక రోజులు, గంటల కొద్ది చర్చ జరిగిన తరువాత భూసేకరణ, పునరావాసం,

పునస్థాపనలో న్యాయబద్ధమైన నష్టపరిహారం, పారదర్శకత హక్కు చట్టం, నం. 30 ఆఫ్ 2013 (Right to Fair Compensation and Accountability in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013) గా జనవరి 1, 2014 నుండి అమలులోకి వచ్చింది.

పాత చట్టం ప్రకారం నష్టపరిహారం అనే ఏకైక అంశం కాకుండా, భూసేకరణ ప్రక్రియలో సెక్షన్ 4 (1) ప్రకారం సామాజిక ప్రభావాల మదింపు (Social Impact Assessment), పాదర్శకత పెంచడం, భూములు, ఉపాధి కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు, పునరావాసానికి కనీస ప్రమాణాలు, భూమికి భూమి, భూ యజమానులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం కోసం లేక ప్రయోజనం చేకూర్చడం కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని చాలా గొప్పగా యూ.పి.ఏ. ప్రభుత్వం అన్ని వర్గాల మన్ననలు పొందినది. ప్రాజెక్టుల కొరకు **భూసేకరణ చెయ్యాల్సి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టుల కారణంగా కలిగే లాభం కన్నా నష్టం ఎక్కువ ఉన్నట్లు అంచనా వేయబడితే భూసేకరణకు అనుమతి లేకుండా చేయగలిగే హక్కు ప్రజలకి కల్పించింది.** ఈ కొత్త చట్టం ద్వారా నిర్వాసితులకు, ప్రజలకు, ప్రత్యక్ష, పరోక్ష బాధితులకు తమ వాదనలను వినిపించుకోవడానికి న్యాయం పొందడానికి కొంతవరకు మెరుగైన అవకాశాలు కల్పించడమైనది. ఈ 2013 చట్టం పేరులోనే భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయబద్ధమైన నష్టపరిహారం, పారదర్శకత హక్కు అనడం వల్ల భూసేకరణ ఏ విధంగా చేయవలసి ఉంటుందో మనం గమనించవచ్చు. ఈ చట్టం భారతదేశంలో ఒక్క జమ్ముకాశ్మీర్ మినహాయించి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఖచ్చితంగా అమలు చేయాలనీ నిర్దేశింపబడినది.

**ప్రస్తుతం ప్రజా ప్రయోజనాల కోసం భూసేకరణ చేయాల్సి వస్తే ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పాటించాల్సిన పద్ధతులు :**

1. సామాజిక ప్రభావం మరియు ప్రజా ప్రయోజనం నిర్ధారణ కోసం ప్రాథమిక విచారణ జరిపించాలి.
2. సామాజిక ప్రభావం మరియు ప్రజాప్రయోజనం నిర్ధారణ కోసం ప్రాథమిక విచారణ చేసి ఇవ్వబడిన నివేదిక పరిశీలన, విశ్లేషణ కోసం ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారితో కూడిన స్వతంత్ర్యమైన నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి (సబ్ సెక్షన్ (1) ప్రకారం).
3. సబ్ సెక్షన్ (2) ప్రకారం ఆహార భద్రత ప్రయోజనాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

పైన తెలిపిన ముఖ్యమైన అంశాలను పూర్తి చేసిన తదనంతరం భూసేకరణ కోసం ప్రభుత్వం అధికారిక గెజెట్ ద్వారా ఆ ప్రాంతంలో సర్క్యులేషన్‌లో ఉన్న రెండు దినపత్రికలల్లో (ఒకటి స్థానిక భాష) నోటిఫికేషన్ ప్రచురింపజేయాలి. ప్రభుత్వ వెబ్‌సైట్‌తో పాటు స్థానిక పంచాయతి కార్యాలయాల్లో మరియు మండల కార్యాలయం, సబ్ డివిజనల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా నోటిఫికేషన్ ప్రతులు అందరికీ అందుబాటులో ఉండే లాగున ఉంచాలి.

సెక్షన్ 43 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ అధికారుల విధులు, బాధ్యతలు వెల్లడించాలి. సెక్షన్ 16లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం, పునరావాసం, రిసెటిల్మెంట్ పథకం ముసాయిదా తయారీ ప్రక్రియ చేయాలి. గ్రామస్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఈ నోటిఫికేషన్‌లోని వివరాలపై పూర్తి అవగాహన కల్పించాలి. గ్రామ సభల్లో తీర్మానాలు చేయించి ప్రజా ఆమోదం పొందాలి.

సెక్షన్ (3) సబ్ సెక్షన్ (1) ప్రకారం ప్రతీ డిక్లరేషన్ (నోటిఫికేషన్) అనగా భూ నిర్వాసితుల నుంచి తీసుకునే పత్రంలో భూసేకరణ ఏ ఉద్దేశ్యం కోసం మరియు మొత్తం ఎంత భూమి అవసరం మరియు ప్రాజెక్టు పూర్తి ప్రణాళికా వివరాలు పొందుపరచి డిక్లరేషన్ పత్రంలో సంబంధిత వ్యక్తుల ద్వారా ఆమోదం పొందాలి. ఈ డిక్లరేషన్ ముసాయిదాతో పాటు పునరావాసం, పునస్థాపన పథకం ముసాయిదా పూర్తి వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలి. పునరావాసం, పునస్థాపన పథకం ముసాయిదా ప్రకటించలేని పరిస్థితులల్లో ఈ సబ్‌సెక్షన్ ప్రకారం ఎలాంటి డిక్లరేషన్ ప్రకటన చేయరాదు.

భారతదేశ ఆదేశిక సూత్రాల ప్రకారం, ప్రజా ప్రయోజనాల చట్టం ప్రకారం కార్యనిర్వహణ కొనసాగిస్తానని ప్రమాణ పూర్వకంగా ప్రతిజ్ఞ చేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాలకులు, అధికారులు మల్లన్నసాగర్ రిజర్వాయర్ భూనిర్వాసితుల మరియు బాధితుల విషయంలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలిస్తుంటే మన భారత రాజ్యాంగం ఏ స్థితిలో ఉన్నది అనే భయం కలుగుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నర కోట్ల ప్రజల ఆశల పల్లకిగా 2, జూన్ 2014లో ఆవిష్కృతమైనప్పటి నుండి భూసేకరణ కోసం చేపట్టిన లేక తీసుకువచ్చిన అనేక జీవోలను పరిశీలిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పనిచేస్తుందా లేదా అనే విషయం కె.సి.ఆర్. మాటల్లోనైతే మెడ మీద తల ఉన్న ప్రతివారికి (తలలో మెదడు ఉన్న ప్రతి వారికి) దిమ్మతిరిగినట్లు అవుతున్నది.

డిసెంబర్ 2014లో జీ.వో. నెం. 50,
మే 2015లో జీ.వో. నెం. 69,
జూన్ 2015లో జీ.వో. నెం. 75,
జులై 2015లో జీ.వో. నెం. 123,
అక్టోబర్ 2015లో జీ.వో. నం. 190,
నవంబర్ 2015లో జీ.వో. నెం. 214

ఇలాంటి జీ.వో.లు విడుదల చేసి భారత రాజ్యాంగాన్ని, భారత పార్లమెంటును, చట్టాన్ని, ఆదేశిక సూత్రాలను అపహాస్యం చేసిన వ్యక్తిగా కె.సి.ఆర్. చరిత్రలో నిలిచిపోతాడు.

**బలవంత భూ ఆక్రమణపై ఆదివాసీ అమెరికన్ రెడ్ ఇండియన్ నాయకుడి లోతైన స్పందన**

So, when the Great Chief in Washington sends word that he wishes to buy our land, he asks much of us. The Great Chief sends word he will reserve us a place so that we can live comfortably to ourselves. He will be our father and we will be his children. So, we will consider your offer to buy our land. But it will not be easy. For this land is sacred to us. This shining water that moves in the streams and rivers is not just water but the blood of our ancestors. If we sell you the land, you must remember that it is sacred, and you must teach your children that it is sacred and that each ghostly reflection in the clear water of the lakes tells of events and memories in the life of my people. The water's murmur is the voice of my father's father.

You must teach your children that the ground beneath their feet is the ashes of our grandfathers. So that they will respect the land, tell your children that the earth is rich with the lives of our kin. Teach your children that we have taught our children that the earth is our mother. Whatever befalls the earth befalls the sons of earth. If men spit upon the ground, they spit upon themselves. This we know; the earth does not belong to man; man belongs to th earth. This we know. All things are connected like the blood which unites on family. All things are connected.

1894 చట్టం ప్రకారం భూసేకరణ మొత్తం వ్యవహారంలో కలెక్టర్ ప్రధాన పాత్రధారిగా బాధ్యత నిర్వహించే అధికారం ఉన్నది. కానీ 2013 చట్టం ప్రకారం భూసేకరణలో కలెక్టర్ యొక్క పాత్ర చాలా నామమాత్రం. ఆయన ఒక ఎగ్జిక్యూటివ్ అధికారిగా మాత్రమే బాధ్యతలు నిర్వహించాలి. కలెక్టర్‌కు మొత్తం వ్యవహారంలో దిశా నిర్దేశం చేసే అర్హత, అధికారాలు లేవు. 1894 చట్టం ప్రకారం, కలెక్టర్ తన అధికారాలను ఉపయోగిస్తూ ప్రజా అవసరాలు మరియు అర్జెన్సీ క్లాజ్ అనే పేరుతో ప్రజలకు చేసిన అనేక నష్టాలను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ల అధికారాలను కుదిస్తూ రాజ్యాంగబద్ధమైన భూసేకరణ చట్టాన్ని రూపొందించడం జరిగింది. సెక్షన్ 5ఎ, 1894 భూసేకరణ చట్టం ప్రకారం పబ్లిక్ హియరింగ్‌లో కలెక్టరే పూర్తి అధికారాలతో నిర్వహించేవారు, కానీ 2013 చట్టం ప్రకారం భూ నిర్వాసితుల మరియు బాధితుల డిక్లరేషన్ విషయంలో ప్రతీ వ్యక్తి సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే కానీ పబ్లిక్ హియరింగ్ అనే ప్రాసెస్ పూర్తి కాదు. 1894 చట్టం ప్రకారమైనా, 2013 చట్టం ప్రకారమైనా ప్రభుత్వ పాలనా అధికారాలు కలిగి ఉన్న ముఖ్యమంత్రి కానీ మంత్రులు కానీ ఏ స్థాయిలోని ప్రజా ప్రతినిధులు కానీ భూసేకరణ విషయంలో ప్రత్యక్ష కార్యాచరణలో వీరి జోక్యానికి సంబంధించిన అధికారాలు కానీ అనుమతులు కానీ ఎక్కడా పొందుపరచి లేవు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని మరియు ప్రజా ప్రయోజనాలను చట్ట సభల ద్వారా పరిపాలన చేయవలసిన బాధ్యతను విస్మరించి ఎగ్జిక్యూటర్స్ లేక వివిధ స్థాయిల్లో పని చేయవలసినటువంటి నిర్వహణ కమిటీల పనిని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేస్తూ నేడు తెలంగాణ రాష్ట్ర పాలకులు రాజ్యాంగాన్ని, చట్టాలను ప్రజాప్రయోజనాలను అవహేళన చేస్తూ, న్యాయాన్ని తుంగలో తొక్కుతూ, తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఎటువంటి నిర్దిష్ట ప్రణాళిక లేకుండా, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) లేకుండా, పర్యావరణ అనుమతులు ఏవి లేకుండా, అస్సలు ప్రాజెక్టు బాధ్యత ఏ అధికారిదో చెప్పకుండా గత ఎనిమిది, పది నెలల నుండి మల్లన్నసాగర్ రిజర్వాయర్ పేరిట వేల మంది అమాయక రైతులను, ప్రజలను భయభ్రాంతులకు లోను చేస్తున్నారు. భారతదేశంలో ఇప్పటి వరకు నిర్మించిన అన్ని ప్రాజెక్టులు, మన రాష్ట్రంలో ఉన్న శ్రీరాంసాగర్, నాగార్జునసాగ్, శ్రీశైలం, నిజాంసాగర్, సింగూరు, కడెం, కిన్నెరసాని, జూరాల, అప్పర్ మానేర్, లోయర్ మానేర్, మిడ్ మానేర్, హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్ ప్రాజెక్టులు అన్నీ కూడా నదులు, ఉప నదుల మీద నిర్మాణమైనటువంటి విషయం మనందరికీ తెలిసిందే. లోతట్టు ప్రాంతం, కొండ ప్రాంతాల్లో, నీరు ఎక్కువగా ఇంకనటువంటి స్వభావం గల ప్రాంతం, ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ కొండల సపోర్ట్‌తో ప్రాజెక్టుల నిర్మాణాలను డిజైన్ చేయటం మనం చూసాం. దీనికి పూర్తి భిన్నంగా మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను చదునైన నేల మీద కట్టి తీరుతాం అనడం చాలా

దుర్మార్గం, అశాస్త్రీయం కూడా. మనకి తెలిసిన వరకు ఉపనదుల మీద నిర్మించిన ప్రాజెక్ట్‌ల సామర్థ్యమే 20 టి.యం.సీ.లకు మించి లేదు. ఎటువంటి నది కానీ, ఉపనది కానీ, వాగు కానీ, నీళ్ళ పాయ కానీ లేని చోట 50 టి.యం.సీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తాం అనడం ఎంత మాత్రం ఆచరణ సాధ్యం కాదు.

భూసేకరణ చట్టం 2013, సెక్షన్ (5) ప్రకారం సామాజిక ప్రభావాల మదింపు వివరాల సేకరణను ప్రభావిత ప్రాంతాల్లో రెండు దశల్లో జరపవలసి ఉన్నది. మొదటి దశ ప్రారంభానికి ముందు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేస్తూ నిర్దేశిత తేది, సమయం, సభా వేదికను అందరికీ అర్ధమయ్యే రీతిలో ప్రచారం చేసి పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలి. రెండవ హియరింగ్ సెక్షన్ 16 (5), 2013 చట్టం ప్రకారం పునరావాసం మరియు పునస్థాపన స్కీమ్ తయారు చేసిన తదనంతరం ఆ వివరాలను తెలియపరచడం కోసం, నిర్దేశించిన తేది, సమయం, సభా స్థలిలో బాధ్యులైన అధికారి పర్యవేక్షణలో నిర్వహించి పూర్తి సమాచారం అందించాలి.

సెప్టెంబర్ 5, 2014వ సంవత్సరం నాడు లోక్‌సభలో భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయ బద్ధమైన నష్టపరిహారం, పారదర్శకత హక్కు చట్టం, 2013 నం. 30 ఆఫ్ 2013, బిల్లు పాస్ అవ్వడం జరిగింది.

**జీవో 123 వెనుక మర్మం :**

123 జీవో అనేది ఒక అమ్మకపుదారునికి కొనుగోలుదారునికి మధ్య ఒక వ్యాపార ఒప్పందం లాంటిది. ప్రభుత్వాలు వ్యాపారం చేయడం కోసం ఏర్పాటు కావు. ప్రభుత్వం అంటే ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాంగ బద్ధమైన చట్టాల అమలు కోసం, ప్రజల కనీస హక్కుల పరిరక్షణ కోసం ఒక రక్షణ కవచంగా ఉండవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది.

ప్రజాప్రతినిధి అంటే ఒక ప్రజాసేవకుడు. ప్రజల ద్వారా, ప్రజలచేత, ప్రజలకొరకు ప్రజాసేవకునిగా పరిపాలనాదక్షతతో ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగ ఆదేశిక సూత్రాల ప్రాతిపదికన తన బాధ్యతను నిర్వహించిన వారి వల్లనే ఈ ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు నమ్మకం ఉంటుంది. అట్టడుగు వర్గాలను, వెనుకబడిన కులాలను, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను ప్రత్యేక శ్రద్ధతో పరిపాలన కొనసాగినప్పుడే అసమానత తగ్గే అవకాశం ఉంటుంది. పాలకులు ఉన్న చట్టాలను అమలు చేసేప్పుడు కాని, కొత్త చట్టాలను రూపొందించేప్పుడు కాని, లేక చట్టాల పరిధిని తూట్లు పొడవకుండా జీవోలు తయారు చేసేప్పుడు రాజ్యాంగ ప్రామాణిక సూత్రాలకు లోబడి చేయవలసి ఉంటుంది. ఇందుకు పూర్తి

భిన్నంగా తెలంగాణ ప్రభుత్వం నమ్మిన వాళ్ళను నిలువునా గొంతులు కోసే విధంగా 2014 జూలై నుండి కప్పగంతులు వేసినట్టుగా ప్రతి నాలుగు నెలలకోసారి 'భూ ఆక్రమణ' కోసం జీవోలను తీసుకురావడం జరిగింది.

వాస్తవంగా చెప్పాలంటే వాటిని జీవోలు కూడా అనడానికి వీలులేదు. తామే చాలా తెలివిగల వారిమి అనుకుంటూ ఒక బావిలో కప్పలాగా, ఒక బండి కింది కుక్కలాగా భ్రమపడే మూర్ఖపు దొరల అహంకారానికి నిలువుటద్దంగా, నిలువెత్తు సాక్షంగా విడుదల చేయబడిందే ఈ 123 జీవో. ఈ జీవో యొక్క పూర్తి అంతరార్థం ఈ విధంగా ఉన్నది అనేది జగమెరిగిన సత్యం. ఒక బలవంతుడు, బలహీనుణ్ణి ముప్పుతిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్ళు తాగించి, తన ఇష్టారాజ్యంగా ధరను నిర్ణయించి అమ్మకపుదారుని యొక్క కనీస హక్కులను తుంగలోతొక్కి, భూఆక్రమణకు పాల్పడే రౌడీల, గుండాల రాచరిక పద్ధతికి పరాకాష్ఠ అయినటువంటిదే 123 జీవో.

తెలంగాణ ప్రజలారా... ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను ఒప్పించి, అభివృద్ధి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుది. దీనికి ఏ ఒక్కరు కూడా వ్యతిరేకం కాదు. ఈ రోజు 123 జీవో ద్వారా కాకుండా 2013 చట్టం ద్వారా తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేయాలనేదే అసలు సిసలైన తెలంగాణ వాదుల అభిప్రాయం. దయచేసి ఎవ్వరు కూడా దీన్ని పార్టీల పరిధిలో ఆలోచించకుండా, రాజకీయ పార్టీల గెలుపు-ఓటమిల కోణంలో చూడకుండా, ప్రజాస్వామ్య బద్ధంగా ఆలోచించాలని కోరుతున్నాం.

ఇది ప్రతిపక్షాల గెలుపనో, ప్రభుత్వ ఓటమనో గుడ్డు మీద వెంట్రుకలు ఏరినట్టు చూడవద్దు. ప్రజల ఆకాంక్షని హైకోర్టు న్యాయబద్ధమైనదిగా భావించి ఈ ప్రభుత్వానికి చేసిన సూచనను పూర్తిగా అర్థం చేసుకుని, అనవసర ప్రతిష్టకు పోకుండా విచక్షణ తోటి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ముందుకు సాగాలని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షని నాలుగున్నర కోట్ల ప్రజలకి తెలియపరచడంలో ముఖ్య భూమిక పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన కారకుడైన కె.సి.ఆర్.కు ఒక సహచరునిగా, మిత్రునిగా, టి.ఆర్.యస్. పార్టీ ఆవిర్భావానికి నేతృత్వం వహించిన ముఖ్యమైన వ్యక్తిగా మీతో నా అభిప్రాయం పంచుకుంటున్నాను.

**- మీ గాదె ఇన్నయ్య**

# ప్రజాస్వామిక పాలనతో బతుకు తెలంగాణ సాధించుకుందాం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎవరి కోసం, ఎందుకోసం అనే ప్రశ్నలకు, సందేహాలకు, భయాలకు, విమర్శకు గత 60 సంవత్సరాలుగా కొనసాగిన సుదీర్ఘ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఎన్నో సందర్భాలలో చర్చించడం, అవగాహన చేసుకోవడం, సారూప్యత కలిగిన సమాధానాల ద్వారా సంతృప్తి చెందడం కారణంగానే రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాన్ని, ఆకాంక్షను సజీవంగా ఉంచగలిగామన్నది జగమెరిగిన సత్యం.

ప్రపంచ వ్యాప్తంగా విభిన్న దేశాలలో జాతులు, మతాల, కులాల మరియు ఉపకులాల సమస్యల కారణంగా, ముఖ్యంగా ఐడెంటిటీ సమస్య ప్రాతిపదికన ఉద్యమాలు రావడం స్వతంత్ర దేశాలు, రాష్ట్రాలు ఏర్పాటు కావడం మనందరికీ తెలిసిన విషయమే. చిన్న చిన్న దీవులుగా ఉండి స్వతంత్ర దేశాలుగా పరిపాలన కొనసాగుతున్న దేశాలలోగాని అతి ఎక్కువ విస్తీర్ణం కలిగి, జనాభా కలిగిన చైనా, భారతదేశాలలో కుటుంబ పాలన చాలా ప్రమాదకరమైనదిగా మారిన అనేక చేదు అనుభవాల చరిత్ర మనందరికీ అర్థమైనటువంటి విషయం. భారతదేశం 1947కు ముందు సుమారు 525 ప్రిన్సీ స్టేట్స్‌గా, సంస్థానాలుగా సుమారు 400 సంవత్సరాల పరిపాలన పరిశీలించినచో కూడా కుటుంబ పాలన లేక ఏకవ్యక్తి పాలన లేక వారసత్వ పాలన వల్ల జరిగిన అనేక నష్టాలను అప్రజాస్వామిక విధానాలను మనందరం ఇప్పటికి నెమరు వేసుకుంటున్నవే. ఎన్నో చేదు అనుభవాల చరిత్ర చవిచూసిన తెలంగాణ ఉద్యమకారులకు కూడా రాష్ట్ర సాధన క్రమంలో నేడు కొనసాగుతున్న కుటుంబ పాలన లేక వ్యక్తి పాలన విధానంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే తీవ్రమైన నష్టాలకు గురయ్యే అవకాశం ఉంటుందని చాలా సందర్భాలలో మాట్లాడుకోవడం జరిగింది.

అప్రజాస్వామిక విధానాలకు, నిరంకుశ పాలనకు అడ్డుకట్ట వేయడానికి బహుళ పార్టీ విధానం అవసరమని అందరం భావించాం. సెంటిమెంట్ సాధన, ఆకాంక్ష ముసుగులో నియంతృత్వ పోకడలు అంకురార్పణ చెందే అవకాశం ఉందని తెలిసినప్పటికీ ప్రజాస్వామికవాదుల, ఉద్యమకారుల మెతక వైఖరి కారణంగా, అతి నమ్మకం కారణంగా సమిష్టి నిర్మాణం సమాధి కాబడి, ఒక వ్యక్తి సెంట్రిక్‌గా రాష్ట్ర సాధన ఉద్యమం కొనసాగడం వల్ల కొన్ని దుష్ఫలితాలను నేడు మనం చూస్తున్నాము. స్వార్థపరులైన నాయకుల జెండాను, ఎజెండాను పూర్తిగా అర్థం చేసుకోనంత కాలం మెజారిటీ ప్రజలు నష్టాలకు గురికావలసి వస్తుందనే దానికి నిలువెత్తు సాక్ష్యం నేటి తెలంగాణ పరిపాలన.

భారతదేశంలో అక్కడక్కడ జాతీయ పార్టీలు అయిన బిజేపి, కాంగ్రెస్ పాలన ఉన్నా, మొత్తం 29 రాష్ట్రాలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్ 6 రాష్ట్రాలలోను, బిజేపీ 5 రాష్ట్రాలలోను పరిపాలన కొనసాగుతుంది. అత్యధిక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల పరిపాలనే కొనసాగుతుండడం మనం చూస్తున్నాం.

| పార్టీ | మొత్తం రాష్ట్రాలు | మొత్తం జనాభా |
|---|---|---|
| ప్రాంతీయ పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల జనాభా | 13 | 67,75,90,169 |
| బిజేపీ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల జనాభా | 5 | 22,86,00,124 |
| కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల జనాభా | 6 | 2,51,32,649 |
| బిజేపీ, కూటమి పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల జనాభా | 5 | 21,44,10,489 |
| కాంగ్రెస్, కూటమి పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల జనాభా | 1 | 6,11,30,704 |

పై వివరాల ఆధారంగా ప్రజలు, ప్రాంతీయ పార్టీల పట్ల రోజురోజుకు పెంచుకున్న ఆదరణ, ఆకాంక్షను చూడవచ్చు. ప్రాంతీయ పార్టీల వలన ప్రజలకు జవాబుదారితనం మరియు అభివృద్ధి ఎక్కువగా జరగవచ్చునే నమ్మకం ఉన్నది. పరిపాలనా సౌలభ్యం, జాతీయ పార్టీల పెత్తనం లేకుండా స్థానిక ప్రజల అవసరాలకు తగిన రీతిలో ప్రణాళికా రూపకల్పన చేసుకోవడం ద్వారా అభివృద్ధి చాలా తొందరగా, వివక్షకు అవకాశం లేకుండా అన్ని విభాగాల అభివృద్ధి ప్రజల అవసరాలకు తగిన రీతిలో అవుతుందనే నమ్మకంతోటే ప్రాంతీయ పార్టీల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారనే విషయం మనందరికీ తెలిసినదే. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్న ఈ ప్రాంతీయ పార్టీల పరిపాలన మొత్తంగా చూసినప్పుడు పూర్తిగా చెడుగా ఉన్నదని గాని, మంచిగా ఉన్నదనిగాని తేల్చి చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం. ప్రారంభంలో ప్రాంతీయ పార్టీల వలన ఎక్కువ రాష్ట్రాలలో మంచి జరిగిందనే భావనే ఎక్కువగా ఉన్నది. **కుటుంబ పాలన, ఏక వ్యక్తి పాలన, వారసత్వ పాలన రోజురోజుకు పెరుగుతుండడం మరియు కులాల సమీకరణ, ఆధిపత్యం, ఈర్ష్యా ద్వేషాలు ఎక్కువవుతున్న నేటి పరిస్థితిలో ప్రాంతీయ పార్టీల పాలన వలన కొంతమేరకు చేదు అనుభవాలను చూడవలసి వస్తున్నది.**

ఇంకొక వైపు ఆయా రాష్ట్రాలలో తమకు తాము బలహీనులము అనుకొని బలహీన పడుతున్న ప్రతిపక్ష పార్టీల కార్యాచరణ, వింతైన మనస్తత్వ ధోరణి కారణంగా ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు పూర్తిగా హరించబడుతున్నాయి. ప్రాంతీయ పార్టీలను ప్రజాస్వామ్య

కరించకపోతే రానున్న రోజులలో తీవ్రమైనటువంటి నష్టం, దుష్పరిణామాలు మొదలయ్యే అవకాశం ఉన్నది. **తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ శక్తి ఆవిర్భావం చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.** తెలంగాణ ప్రాంతానికున్న ప్రత్యేకత రీత్యా అనగా గత 80 సంవత్సరాలుగా ఈ గడ్డపైన అనేక రకాల ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలు జరగడం వల్ల ప్రజలు ఉద్యమస్ఫూర్తిని, తిరుగుబాటు ధోరణిని అలవరచుకోవడం వల్ల, చైతన్యవంతులు కావడం వల్ల ప్రశ్నించే తత్వం ఎక్కువగా ఉన్నది. **తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సమయంలోనే తెలంగాణలోని మెజారిటీ ప్రజల అభివృద్ధి కోసం లాండ్ పాలసీ, ఎడ్యుకేషన్ పాలసీ, హెల్త్ పాలసీ, అగ్రికల్చర్ పాలసీ, ఇరిగేషన్ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీ, వెనుకబడిన కులాల, వర్గాల (SC, ST, BC) సంక్షేమ పథకాల పాలసీ, విద్యుత్ పాలసీ, IT పాలసీలను ఏర్పాటు చేసుకోవాలని సుదీర్ఘ చర్చ చేయడం జరిగింది. (వీటన్నిటితో పాటు ఉద్యోగస్తుల నియామకాలు, విధివిధానాల గురించి చాలా సుదీర్ఘ చర్చ చేయడం జరిగింది.) తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను, మండలాలను, నియోజక వర్గాలను, రెవెన్యూ డివిజన్‌లను ఎంపిక చేసి ప్రత్యేక నిధుల కేటాయింపు ద్వారా అసమాన అభివృద్ధిని నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టవలసిన అవసరం ప్రధానంగా ఉన్నదనే విషయాన్ని చాలా తీవ్రంగా చర్చించడం జరిగింది.** అభివృద్ధి కేంద్రీకరణ వల్ల ఉత్పన్నమయ్యే అనేక సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భారతదేశంలో తెలంగాణ ప్రాంతానికున్న ప్రత్యేకతను రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నూతన పద్ధతిలో పరిపాలన అనగా ఇతర రాష్ట్రాల కంటే భిన్నమైన పద్ధతిలో పరిపాలన కొనసాగాలని, కొనసాగుతుందని తెలంగాణ సమస్త ప్రజానీకం కోరుకున్నది, ఆశించినది. 2014 జూన్ 2వ తేదీ నుండి ప్రారంభమైన కేసిఆర్ ప్రభుత్వ పాలనపై ప్రజలు ఎంతో ఉదార స్వభావంతోటి అనేక సమస్యలను భరిస్తూ 2016 జూన్ 2వ తేదీ వరకు కూడా వేచి చూద్దాం..... టైం ఇద్దాం.... అనే మాటలతోటి ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీలు వేచి చూసాయి. కేసిఆర్ ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు పూర్తి భిన్నంగా, పూర్తి వ్యతిరేకమైన పద్ధతిలో కొనసాగడం వలన తెలంగాణ ప్రజలు ఉహించుకోలేని పరిస్థితి ఉత్పన్నమై దిక్కుతోచని స్థితికి నెట్టివేయబడినది.

**నేరమే అధికారమై నేరస్థుల్ని చేస్తుంటే...**
**నోరుండి ఊరికే కూర్చున్న ప్రతివాడు నేరస్థుడే...**

# మిషన్ కాకతీయ

డిస్ట్రిక్ట్ మైనర్ ఇరిగేషన్ వారు 18-10-2014 వరకు సేకరించిన సమాచారం ప్రకారం 46,531 చెరువులను మరమ్మత్తు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనల ఆధారంగా 5 సంవత్సరాలలో మరమ్మత్తులు చేయడానికి సుమారు 30 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చెరువుల మరమ్మత్తును చేపట్టిందని చెవులు చిల్లులు పడేలాగా అనేక ప్రసార సాధనాల ద్వారా హోరెత్తించాయి. అడ్వర్టైజ్‌మెంట్లకు, ప్రారంభోత్సవాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. కాకతీయుల కాలంనాటి కలలను అనగా గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరించి ప్రపంచ ఖ్యాతి సాధిస్తామని సంబరాలు చేసుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా 12 మార్చి 2015 నాడు కాకతీయ మిషన్ పేరుతో ప్రారంభించబడిన ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం ఆర్భాటాలకు, పత్రికా ప్రకటనలకు, టీవీ ఛానెళ్ళ అడ్వర్టైజ్‌మెంట్లకు హరీష్‌రావు దబాయింపులకు, కేసిఆర్ కోతలు చెప్పుకోవడానికి మాత్రమే ఆచరణ కనపడుతున్నది. 5 సంవత్సరాలలో 30 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదన ద్వారా సుమారు 50 వేల చెరువులను మరమ్మత్తు చేస్తామని చెప్పిన విషయాలకు ఆచరణలకు ఉన్న తేడాను వారు అందించిన జిల్లాల వారి పట్టికల ద్వారా మనందరం చూడవచ్చు. వారు చెప్పేదానికి, చేసేదానికి ఉన్న తేడా, మోసం, దగా ఏ స్థాయిలో ఉన్నదో ఈ పట్టికలను చూసిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందవచ్చు. 5 సంవత్సరాలలో 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని గొప్పగా చెప్పుకున్న ఈ ప్రభుత్వం వారిచ్చిన లెక్కల ప్రకారమే 2 సంవత్సరాలలో 1,140,83,85,000 (ఒక వెయ్యి నూటనలభై కోట్ల ఎనభై మూడు లక్షల ఎనభై ఐదు వేలు) మాత్రమే ఖర్చు చేసినది. అనగా సంవత్సరానికి వీరు పెట్టిన ఖర్చు 700 కోట్లు మించలేదని అర్థం అవుతుంది. ఈ ప్రకారం చూస్తే మిషన్ కాకతీయ కార్యక్రమం పూర్తికావడానికి 43 సంవత్సరాలు పట్టేలాగున ఉన్నది. మిషన్ కాకతీయ కార్యక్రమంలో ఎంతో ఎక్కువ స్థాయిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినప్పటికీ వాస్తవ ఆధారాలు ఉన్నప్పటికీ గత 2 సంవత్సరాలుగా మిషన్ కాకతీయ కార్యక్రమంపైన విమర్శ చేయకపోవడానికి "మన ఊరు – మన చెరువు" అనే టైటిల్‌లో ఉన్న ఆ సెంటిమెంటే ప్రధాన కారణం.

**మిషన్ కాకతీయ గుడిని మింగే లాగున ఉంటే**
**మిషన్ భగీరథ గుడిని, లింగాన్ని మింగేలాగున ఉన్నది.**

## అన్ని జిల్లాలోని మొత్తం ట్యాంకులు, ఆయకట్టు మరియు 26.06.2016 వరకు చెల్లింపులు

| క్ర. సం. | జిల్లా | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | అదిలాబాద్ | 3399 | 3,13,350 | 606 | 24,766.91 | 527 | 10,997.60 |
| 2 | కరీంనగర్ | 6444 | 2,57,942 | 823 | 31,508.17 | 670 | 9,850.82 |
| 3 | ఖమ్మం | 4444 | 3,06,823 | 851 | 25,097.50 | 786 | 11,745.65 |
| 4 | మహబూబ్‌నగర్ | 7497 | 2,44,206 | 1073 | 28,430.56 | 1021 | 13,554.18 |
| 5 | మెదక్ | 8652 | 22,16,449 | 1693 | 36,296.85 | 1455 | 14,713.81 |
| 6 | నల్గొండ | 5288 | 2,72,170 | 843 | 33,423.70 | 786 | 11,802.40 |
| 7 | నిజామాబాద్ | 3195 | 2,10,853 | 659 | 23,410.47 | 638 | 13,829.18 |
| 8 | రంగారెడ్డి | 3281 | 1,25,287 | 583 | 16,371.14 | 497 | 6,973.53 |
| 9 | వరంగల్ | 6789 | 4,23,470 | 1284 | 49,559.11 | 1040 | 20,616.68 |
| | **మొత్తం** | **48,989** | **23,70550** | | **2,68,864.41** | | **1,14,083.85** |

**2,688,64,41,000**
రెండు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది కోట్ల అరవై నాలుగు లక్షల నలభై ఒక్క వెయ్యి

**1,140,83,85,000**
ఒక వెయ్యి నూట నలభై కోట్ల ఎనభై మూడు లక్షల ఎనభై ఐదు వేలు

# ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | సిర్పూర్ | 487 | 40,739 | 109 | 2,961.77 | 94 | 1,666.69 |
| 2. | చెన్నూర్ (ఎస్సి) | 347 | 33,324 | 66 | 1,674.03 | 51 | 586.8 |
| 3. | బెల్లంపల్లి (ఎస్సి) | 449 | 46,518 | 86 | 2,158.29 | 62 | 915.57 |
| 4. | మంచిర్యాల | 122 | 6,302 | 21 | 507.16 | 19 | 227.73 |
| 5. | ఆసిఫాబాద్ (ఎస్టి) | 650 | 53,796 | 103 | 4,570.93 | 92 | 2,335.14 |
| 6. | ఖానాపూర్ (ఎస్టి) | 332 | 22,578 | 64 | 2,267.24 | 60 | 874.24 |
| 7. | ఆదిలాబాద్ | 195 | 8,811 | 15 | 853.4 | 15 | 374.34 |
| 8. | బోథ్ (ఎస్టి) | 186 | 51,939 | 35 | 5,497.54 | 32 | 2,265.14 |
| 9. | నిర్మల్ | 272 | 25,262 | 42 | 1,799.00 | 40 | 824.34 |
| 10. | ముథోల్ | 359 | 25,444 | 65 | 2,477.55 | 62 | 927.61 |
| | **మొత్తం** | **3399** | **3,14,713** | **606** | **24,766.91** | **527** | **10,997.60** |

# కరీంనగర్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | కోరుట్ల | 237 | 14,804 | 47 | 1,638.94 | 36 | 360.78 |
| 2. | జగిత్యాల | 283 | 10,288 | 50 | 1,367.23 | 46 | 575.18 |
| 3. | ధర్మపురి (ఎస్‌సి) | 498 | 33,565 | 60 | 1,937.20 | 50 | 510.71 |
| 4. | రామగుండం | 92 | 3,716 | 11 | 370.58 | 10 | 81.81 |
| 5. | మంథని | 1290 | 17,974 | 112 | 4,362.08 | 96 | 1,722.41 |
| 6. | పెద్దపల్లి | 740 | 30,392 | 51 | 2,353.83 | 45 | 760.67 |
| 7. | కరీంనగర్ | 110 | 4,644 | 17 | 720.94 | 14 | 389.47 |
| 8. | చొప్పదండి (ఎస్‌సి) | 443 | 21,261 | 74 | 3,671.63 | 66 | 1,287.64 |
| 9. | వేములవాడ | 436 | 29,278 | 67 | 2,708.87 | 47 | 468.56 |
| 10. | సిరిసిల్ల | 277 | 24,870 | 49 | 1,564.69 | 46 | 747.47 |
| 11. | మానకొండూర్ (ఎస్‌సి) | 750 | 29,347 | 103 | 2,814.69 | 79 | 1,008.09 |
| 12. | హుజురాబాద్ | 491 | 19,235 | 84 | 3,252.50 | 61 | 759.14 |
| 13. | హుస్నాబాద్ | 797 | 17,801 | 98 | 4,745.00 | 74 | 1,178.89 |
| | **మొత్తం** | **6444** | **2,57,173** | **823** | **31,508.17** | **670** | **9,850.82** |

# ఖమ్మం జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | పినపాక (ఎస్‌టి) | 988 | 73,557 | 131 | 1,924.09 | 127 | 1,367.64 |
| 2. | ఎల్లందు (ఎస్‌టి) | 631 | 48,504 | 112 | 2,744.74 | 106 | 1,249.39 |
| 3. | ఖమ్మం | 75 | 3,840 | 19 | 2,018.66 | 15 | 923.52 |
| 4. | పాలేరు | 296 | 22,435 | 65 | 2,084.57 | 61 | 794.05 |
| 5. | మధిర (ఎస్‌సి) | 196 | 20,676 | 40 | 1,466.60 | 39 | 621.52 |
| 6. | వైరా (ఎస్‌టి) | 309 | 16,772 | 59 | 1,828.18 | 57 | 910.29 |
| 7. | సత్తుపల్లి (ఎస్‌సి) | 448 | 46,842 | 96 | 5,080.55 | 90 | 1,950.36 |
| 8. | కొత్తగూడెం | 256 | 11,811 | 52 | 2,431.79 | 44 | 604.42 |
| 9. | అశ్వరావుపేట (ఎస్‌టి) | 805 | 42,715 | 149 | 2,826.21 | 140 | 1,692.81 |
| 10. | భద్రాచలం (ఎస్‌టి) | 440 | 25,022 | 128 | 2,692.11 | 107 | 1,631.64 |
| | **మొత్తం** | **4444** | **3,12,174** | **851** | **25,097.50** | **786** | **11,745.65** |

## మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | కోడంగల్ | 519 | 21,590 | 77 | 1,307.87 | 77 | 665.59 |
| 2. | నారాయణ్‌పేట్ | 500 | 17,993 | 88 | 1,716.34 | 83 | 470.05 |
| 3. | మహబూబ్‌నగర్ | 206 | 5,793 | 39 | 1,571.59 | 38 | 712.45 |
| 4. | జడ్చర్ల | 635 | 12,672 | 87 | 2,170.46 | 83 | 1,006.26 |
| 5. | దేవరకద్ర | 600 | 60,059 | 93 | 2,978.88 | 92 | 1,124.84 |
| 6. | మక్తల్ | 505 | 13,652 | 64 | 1,446.72 | 59 | 355.23 |
| 7. | వనపర్తి | 578 | 29,410 | 96 | 3,409.80 | 90 | 1,838.61 |
| 8. | గద్వాల్ | 539 | 9,133 | 94 | 1,478.41 | 83 | 447.2 |
| 9. | ఆలంపూర్ (ఎస్‌సి) | 183 | 3,972 | 27 | 560.32 | 25 | 207.81 |
| 10. | నాగర్‌కర్నూల్ | 656 | 17,215 | 83 | 2,527.38 | 80 | 1,220.51 |
| 11. | అచ్చంపేట్ (ఎస్‌సి) | 490 | 17,758 | 90 | 2,744.42 | 88 | 1,997.64 |
| 12. | కల్వకుర్తి | 729 | 11,533 | 66 | 1,131.79 | 65 | 694.03 |
| 13. | షాద్‌నగర్ | 537 | 7,176 | 55 | 1,304.36 | 51 | 419 |
| 14. | కొల్లాపూర్ | 1087 | 20,851 | 114 | 4,082.22 | 107 | 2,393.95 |
| | **మొత్తం** | **7764** | **2,48,806** | **1073** | **28,430.56** | **1021** | **13,554.18** |

# మెదక్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | సిద్దిపేట | 1008 | 14,710 | 161 | 3,204.28 | 149 | 1,923.62 |
| 2 | మెదక్ | 966 | 34,356 | 115 | 3,176.94 | 103 | 1,252.86 |
| 3 | నారాయణ్‌ఖేడ్ | 352 | 12,846 | 68 | 3,144.95 | 58 | 972.29 |
| 4 | ఆందోల్ (ఎస్‌సి) | 809 | 24,789 | 106 | 3,161.70 | 98 | 1,245.64 |
| 5 | నర్సాపూర్ | 1554 | 35,945 | 224 | 6,291.24 | 211 | 2,560.38 |
| 6 | జహీరబాద్ (ఎస్‌సి) | 166 | 10,119 | 498 | 41.97 | 41 | 253.04 |
| 7 | సంగారెడ్డి | 214 | 14,061 | 96 | 1,467.94 | 91 | 710.95 |
| 8 | పటాన్‌చేరు | 365 | 12,235 | 77 | 2,141.85 | 68 | 1,063.65 |
| 9 | దుబ్బాక | 1547 | 30,408 | 244 | 5,081.68 | 209 | 2,173.45 |
| 10 | గజ్వేల్ | 1671 | 38,380 | 553 | 7,784.32 | 427 | 2,557.92 |
| | **మొత్తం** | **8652** | **227,849** | **1693** | **36,296.85** | **1455** | **14,713.81** |

# నల్గొండ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | దేవరకొండ (ఎస్‌టి) | 520 | 24,507 | 82 | 1,957.76 | 68 | 698.63 |
| 2 | నాగార్జునసాగర్ | 500 | 18,106 | 80 | 2,961.42 | 76 | 1,178.95 |
| 3 | మిర్యాలగూడ | 106 | 8,478 | 24 | 610.84 | 21 | 250.04 |
| 4 | హుజూర్‌నగర్ | 281 | 14,642 | 40 | 1,425.74 | 33 | 570.30 |
| 5 | కోదాడ | 187 | 16,247 | 50 | 2,750.47 | 50 | 1,365.36 |
| 6 | సూర్యాపేట | 298 | 16,469 | 46 | 2,017.09 | 46 | 871.42 |
| 7 | నల్గొండ | 348 | 22,645 | 45 | 1,640.74 | 41 | 471.25 |
| 8 | మునుగోడు | 609 | 23,184 | 91 | 4,741.38 | 83 | 1,410.14 |
| 9 | భువనగిరి | 304 | 25,306 | 49 | 2,624.95 | 47 | 546.24 |
| 10 | నకిరేకల్ (ఎస్‌సి) | 713 | 34,903 | 86 | 3,592.49 | 78 | 1,000.77 |
| 11 | తుంగతుర్తి (ఎస్‌సి) | 779 | 41,238 | 132 | 5,178.75 | 131 | 2,020.26 |
| 12 | ఆలేరు | 644 | 27,208 | 118 | 3,922.07 | 112 | 1,418.97 |
| | **మొత్తం** | **5289** | **2,72,932** | **843** | **33,423.70** | **786** | **11,802.40** |

# నిజామాబాద్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | ఆర్మూర్ | 218 | 17,380 | 45 | 2,083.18 | 45 | 1,366.86 |
| 2 | బోధన్ | 199 | 21,907 | 57 | 2,508.60 | 53 | 1,221.21 |
| 3. | జుక్కల్ (ఎస్సి) | 545 | 24,155 | 106 | 3,392.58 | 101 | 1,804.16 |
| 4 | బాన్సువాడ | 224 | 27,674 | 59 | 3,116.60 | 58 | 1,852.79 |
| 5 | ఎల్లారెడ్డి | 796 | 35,679 | 162 | 4,097.18 | 161 | 3,006.14 |
| 6 | కామారెడ్డి | 489 | 20,781 | 90 | 2,252.19 | 84 | 1,189.67 |
| 7 | నిజామాబాద్ (రూరల్) | 387 | 38,337 | 66 | 3,259.38 | 64 | 1,945.49 |
| 8 | బాల్కొండ | 337 | 25,043 | 74 | 2,700.76 | 72 | 1,442.86 |
| | **మొత్తం** | **3195** | **2,10,956** | **659** | **23,410.47** | **638** | **13,829.18** |

# రంగారెడ్డి జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | మేడ్చెల్ | 363 | 15,341 | 81 | 1,732.95 | 68 | 641.32 |
| 2 | కుత్బుల్లాపూర్ | 61 | 1,446 | 14 | 430.19 | 13 | 125.93 |
| 3 | ఇబ్రహీంపట్నం | 677 | 14,737 | 114 | 2,213.12 | 83 | 619.24 |
| 4 | మహేశ్వరం | 389 | 8,561 | 68 | 1,678.07 | 62 | 450.78 |
| 5 | రాజేంద్రనగర్ | 127 | 3,513 | 24 | 477.84 | 19 | 110.01 |
| 6 | చేవెళ్ళ (ఎస్సి) | 529 | 8,268 | 35 | 946.11 | 34 | 269.34 |
| 7 | పరిగి | 593 | 26,843 | 94 | 2,492.33 | 78 | 894.85 |
| 8 | వికారాబాద్ (ఎస్సి) | 327 | 27,277 | 88 | 3,705.83 | 77 | 2,085.56 |
| 9 | తాండూర్ | 211 | 18,874 | 65 | 2,694.70 | 63 | 1,776.50 |
| | **మొత్తం** | **3277** | **1,24,860** | **583** | **16,371.14** | **497** | **6,973.53** |

# వరంగల్ జిల్లాలో మొత్తం ట్యాంకులు

| క్ర. సం. | నియోజకవర్గం | మొత్తం ట్యాంకులు | మొత్తం ఆయకట్టు (ఎకరాలు) | జి.ఓ. ఇష్యూడ్ | | బిల్స్ పెయిడ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | నం. | రూపాయలు (లక్షలలో) | నం. | రూపాయలు (లక్షలలో) |
| 1 | జనగాం | 508 | 20,326 | 86 | 2,877.12 | 79 | 1,138.00 |
| 2 | ఘనపూర్(స్టే.) (ఎస్సి) | 526 | 29,964 | 90 | 3,057.51 | 84 | 1,404.91 |
| 3 | పాలకుర్తి | 455 | 27,496 | 88 | 3,944.71 | 85 | 1,659.60 |
| 4 | డోర్నకల్ (ఎస్టి) | 371 | 23,723 | 69 | 3,514.59 | 67 | 1,621.21 |
| 5 | మహబూబాబాద్(ఎస్టి) | 398 | 31,312 | 82 | 3,982.22 | 67 | 1,089.91 |
| 6 | నర్సంపేట | 393 | 30,392 | 77 | 3,636.89 | 72 | 1,672.28 |
| 7 | పరకాల | 367 | 25,399 | 92 | 3,614.62 | 91 | 1,681.56 |
| 8 | వరంగల్ (పశ్చిమ) | 4 | 143 | 1 | 48.48 | 1 | 36.36 |
| 9 | వరంగల్ (తూర్పు) | 6 | 686 | 4 | 579.6 | 4 | 151.1 |
| 10 | వర్ధన్నపేట (ఎస్సి) | 351 | 28,918 | 75 | 3,290.55 | 70 | 1,879.33 |
| 11 | భూపాలపల్లి | 637 | 52,596 | 119 | 5,459.52 | 113 | 3,082.73 |
| 12 | ములుగు (ఎస్టి) | 1780 | 1,02,732 | 292 | 7,881.50 | 257 | 4,216.53 |
| | **మొత్తం** | **5796** | **3,73,687** | **1075** | **41,887.41** | **990** | **19,633.51** |

ఈ సమయంలోనే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితున్నై, నా తోటి సహచరుల ఆచరణ, త్యాగం, పట్టుదల, నూతన సమాజ నిర్మాణానికి రూపొందించే ప్రణాళిక చుసిన తర్వాత పూర్తి కాలం నా జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని విద్యార్థి, యువజన, రైతు కార్మిక వర్గాల అనేక ఉద్యమాలతోటి మమేకమైనాను. ఈ రాష్ట్రంలోని అనేక జిల్లాలతో పాటు, ఈ దేశంలోని అనేక రాష్ట్రాలలో పర్యటించి వాస్తవ పరిస్థితిని కళ్ళార చూడడం జరిగింది. ఈ దేశంలోని ఆర్థిక, అసమానతతో పాటు, సామాజిక అంశాలు, కులాల గురించి అవగాహన చేసుకున్నాను....

ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన అనేక మార్పుల కారణంగా అనేక దేశాల్లోని అనేక పోరాటాలు, ఉద్యమాలు ఎంతో కొంత వెనుకడుగు వేసాయి. నష్టాలకు గురైనాయి. రష్యా, చైనా తరహాలో ప్రపంచంలోని మిగతా దేశాలలో విప్లవాలు విజయవంతమై నూతన సమాజ ఆవిర్భావం సమీప భవిష్యత్తులో జరుగుతుందనే నమ్మకం చాలా మందిలో సడలినది. ఈ పరిస్థితుల్లోనే నేను పూర్తి అనారోగ్యానికి గురి కావడం వల్ల కొద్ది కాలం సాధారణ జీవితం జీవించాల్సిన పరిస్థితి ఏర్పడినది. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తిరిగి అనేక సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకొని గెలుపు - ఓటమిల ఆటు పోటుల తోటి కొంత కాలం జీవితం గడిపాను.

1996 నుండి ప్రాంతాల మధ్య అసమానతలను అధ్యయనం చేసి నాకు తోచిన విశ్లేషణను తెలంగాణ ప్రజలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించాను. ఇది ఆనాడు అన్ని రాజకీయ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, ఉద్యోగ, విప్లవ పార్టీలతో సహా అసెంబ్లీలో కూడా చర్చనీయ అంశమైంది. నిస్వార్థంతో ప్రారంభమైన ఈ ఉద్యమం అప్రజాస్వామికంగా, స్వార్థపూరితంగా కొనసాగడం ప్రారంభమైన తర్వాత నేను నా సహచరులతోటి సక్రమమైన మార్గంలో కొనసాగడానికి ఎంతో కొంత ప్రయత్నించి ఇంకా లాభం లేదనుకొని నాకు నేనే వారితో దూరమైనాను. నా 32 సంవత్సరాల అంటే 1974 నుండి 2006 వరకు కొనసాగిన నా ప్రస్థానం నేర్పిన అనేక అనుభవాలను ఆకళింపు చేసుకొని నా మిగిలిన జీవితానికి దిశా నిర్దేశం చేసుకోవాలని ఎంతో ఘర్షణ పడ్డాను.

అనేక అంశాలను పరిశీలించిన తర్వాత ఈ సమాజంలో అనేక మార్పులకు కారకులైన గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర అధ్యయనం చేయగా వీరిలో ఎక్కువ మంది వారి బాల్య జీవితం అనాధగా జీవించారని తెలిసింది. ఎంతో మంది సహకారం వలన ఈ అనాధ బిడ్డలు కసితోటి, పట్టుదల తోటి అనేక గొప్ప విజయాలకు అంకురార్పణ చేసినారు. ఇది అనాధ

బిడ్డల కొంత మంది చరిత్ర మాత్రమే. మరి కొంత మంది అనాధ బిడ్డలు స్వార్ధపరుల చేతుల్లో బంధీఅయి అనేక రకాల నేరాలు, ఘోరాలు చేస్తున్నారు. వీరి జీవిత ప్రయాణం వీరి ఇష్టాలకు, ఆలోచనలకు సంబంధం లేకుండా కొనసాగుతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే వీరి ఆచరణ అంతా కిరాయి వస్తువుగా పనిచేస్తున్నది. ఈ సమాజంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్‌గా, దొంగలుగా రికార్డుకి ఎక్కి చరిత్రలో వ్రాయబడుతున్నారు.....

ఈ విధంగా ఇటు మంచి పనులకు, అటు చెడు పనులకు ఈ అనాధ బిడ్డలు ప్రసిద్ధి గాంచినారు. ఈ వాస్తవాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని వీరితో నా భవిష్యత్ జీవితాన్ని గడపాలని నిర్ణయించు కున్నాను. వీరిలో ఉన్న పట్టుదలకు, కసికి నేను చేయూతనిచ్చి చెడు వైపు ఆకర్షితులవుతున్నవారికి ప్రత్యాన్మాయ అవకాశాలు చూపించి వారికి ఒక నూతన జీవితాన్ని అందించాలని, వారు ఈ సమాజంలోని అనేక మంది బిడ్డల్లాగా జీవించడానికి సానుకూల వాతావరణాన్ని ఏర్పాటుచేయాలని అభిప్రాయపడ్డాను. ఈ బిడ్డలు కోల్పోయిన, కావాలనుకుంటున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానం, ఆదరణ, స్పర్శను అందిస్తూ జీవితం పట్ల, భవిష్యత్ పట్ల ఒక ఆశను, ఆశయాన్ని రగిలించి భారతమాత ముద్దు బిడ్డలుగా తీర్చి దిద్దుతూ రేపటి తరానికి ఆశాజ్యోతులుగా తీర్చి దిద్దాలని బలమైన లక్ష్యంతోటి ఈ భాద్యతను ఎంచుకున్నాను.....

**భారత దేశంలో అందరికి, అన్నింటికీ అనగా మనుష్యులకు, జంతువులకు, రాయి, రప్ప, చెట్టు, చేమా మొదలగు అన్ని వస్తువులకు హక్కులు ఉన్నాయి. కాని ఈ దేశంలోని 4 కోట్ల మంది అనాధ బిడ్డలకు మాత్రం ఎలాంటి హక్కులు లేవు. వీరి హక్కుల సాధన కోసం చేతనయినంత కృషి చేయాలని ప్రయత్నిస్తున్నాను. ఈ దేశానికి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చిన మన కుటుంబ వ్యవస్థ రోజురోజుకి విచ్ఛిన్నం అయిపోతున్నది. నాకు చేతనయినంతగా ఈ మానసిక బిడ్డల ద్వారా ఒక పెద్ద కుటుంబాన్ని నిర్మించి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణకు పట్టుదలతో పాటుపడాలని ప్రయత్నిస్తున్నాను. ఈ దేశంలో నేను అనాధను అనే భావనతో ఎవరు ఉండవద్దు అని కోరుకుంటూ.........**

**- మీ గాదె ఇన్నయ్య**

మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలూ తెలుపాల్సిందిగా కోరుచున్నాను.